

చౌడాపూర్‌లో చెరువును తలపిస్తున్న కూడలి



పాఠశాల భవనంను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

త్వరగా మరమ్మతులు చేపట్టాలి

» **కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవన మరమ్మతులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని డార్మెటరీ, భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. భవన లీకేజీలను చూసి విద్యార్థుల సౌకర్యార్థం కావాల్సిన మరమ్మతు పనులు చే పట్టేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉమేష్‌కు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల యోగ క్షేమాలను, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్షచౌదరి, డీఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ప్రిన్సిపాల్ ప్రకాశ్ పాల్గొన్నారు.

పీఎఫ్ సాకుతో కొందరికే అవకాశం

» **కరన్‌కోట్ సీసీఐ కార్మికులతో చర్చలు విఫలం**

తాండూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని కరన్‌కోట్ సీసీఐ కర్మాగారంలో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులు, గ్రామస్తులతో సీసీఐ యాజమాన్యం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. మూడు గంటల పాటు కొనసాగిన చర్చల్లో యాజమాన్యం పీఎఫ్ పేరిట కొందరికి మాత్రమే అవకాశం ఇస్తామని తేల్చి చెప్పింది. దీంతో తొలగించిన 97 మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకుంటేనే ధర్నాను విరమిస్తామని కార్మికులంతా తేల్చిచెప్పారు. గురువారం సీసీఐ కర్మాగారంలోని కాన్ఫరెన్స్ హాలులో కర్మాగారం జీఎం ఎం.శరత్‌కుమార్ ఆధ్వర్యంలో అమిత్‌రంజన్, పాల్, శివదాసన్, అగర్వాల్, లంకా, కాంట్రాక్టర్ కమాల్ పాండే కరన్‌కోట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మైలారం రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, కట్టెల జర్నప్ప, కాంట్రాక్ట్ కార్మిక నాయకులు దస్తప్ప, తాహేర్ పాషా, మోహన్, సుధాకర్ తదితరులతో చర్చలు జరిపారు. కొంతమంది పీఎఫ్‌లో తేడాలున్నాయంటూ యాజమాన్యం పేర్కొనగా, యాజమాన్యానికి రెండు, మూడు సంవత్సరాల నుంచి లేఖలు ఇచ్చినా పీఎఫ్ కట్ చేయలేదని, దానికి మేము బాధ్యులం కామని కార్మికులు అన్నారు. తొలగించిన 97 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ విధుల్లో నుంచి తొలగించడంతో కార్మికులు రోడ్డున పడ్డాయన్నారు. కార్మికుల ధర్నాకు మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అందరినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ఘట్‌కేసర్ మెయిన్ రోడ్డులో వర్షపు నీరు

ముంచెత్తిన వాన

ఉమ్మడి జిల్లాలో భారీ వర్షం

పొంగిపొర్లిన వాగులు, వంకలు.. చెరువులను తలపించిన రోడ్లు

కూలిన చెట్లు, తెగిన వైర్లు.. ఇబ్బందులు పడిన వాహనదారులు

ఉధృతంగా ప్రవహించిన ఈసీ, మూసీ వాగులు



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ దంచి కొట్టింది. సాయంత్రం ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. గంట పాటు కుండపోతగా కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లాయి. చెరువులు, కుంటల్లోకి వరద నీరు చేరింది. చెక్‌డ్యాంలు అలుగు పారాయి. నగర శివారులో రోడ్లన్నీ చెరువులను తలపించాయి. ఆఫీసుల నుంచి బయటకు వచ్చే సమయంలో వర్షం కురవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, ఆగస్టు 7



పరిగి శివారులో పత్తి చేనులో నిలిచిన నీరు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి, వేములనర్వ, కొండారెడ్డిపల్లి, పోమాల్‌పల్లి, కాకునూర్, నిర్దవెల్లి, లేమామిడి, కొత్తపేట, కేశంపేట, సంగెం, ఎక్లాస్‌ఖాన్‌పేట, సంతాపూర్, లింగంధన, తొమ్మిదిరేకుల, అల్వాల, మంగళగూడ, చౌలపల్లి గ్రామాలలో వర్షం దంచికొట్టింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కేశంపేటలో సబ్‌స్టేషన్‌లోకి వరద నీరు వచ్చింది. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అలాగే షాద్‌నగర్ పట్టణంలో గంటన్నర పాటు ఏకధాటిగా వర్షం కురిసింది. రోడ్లు జలమయం కావడంతో ట్రాఫిక్

మిగతా 7వ పేజీలో...

రోడ్లపై కూలిన చెట్లు

దోమ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో వీచిన ఈదురుగాలులకు చెట్లు రోడ్లపై విరిగిపడ్డాయి. తిమ్మాయిపల్లి, ఊటుపల్లి ఫారెస్టు మధ్యలో 10 చెట్లు రోడ్డుపై విరిగి పడ్డాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఇక చౌడాపూర్ మండల కేంద్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. తాండూరు నియోజకవర్గంలో బషీరాబాద్ మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో వ్యవసాయ పొలాల వద్ద వివిధ పనుల్లో నిమగ్నమైన రైతులు, కూలీలు ఇబ్బందులు పడ్డారు. బషీరాబాద్, మైల్వార్, ఎక్మాయి, మంతన్‌గౌడ్, పర్వత్‌పల్లి తదితర గ్రామాల పరిధిలోని పంట పొలాల్లోకి వర్షం నీరు చేరి నీటి కుంటలను తలపించాయి. పలు గ్రామాల ప్రధాన, అంతర్గత



దోమ: తిమ్మాయిపల్లి రోడ్డుపై కూలిన చెట్లు

రోడ్లు జలమయమయ్యాయి. పర్వత్‌పల్లి గ్రామ ప్రధాన రోడ్డు అడగడుగునా గుంతలు ఉండటంతో నీటితో నిండి కుంటలను తలపించాయి. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో గురువారం రాత్రి గంటపాటు భారీ వర్షం కురిసింది. ఘట్‌కేసర్‌లోని ప్రధాన రోడ్డు మరమ్మతులు జరుగుతండటంతో రోడ్డు చెరువును తలపించింది. ఈదురుగాలులతోపాటు ఉరుములు, మెరుపులు రావడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

ఉమ్మడి జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు (మిల్లీమీటర్లలో)

జిల్లా	మండలం	ప్రాంతం	నమోదు
రంగారెడ్డి	శేరిలింగంపల్లి	గచ్చిబౌలి	126.5
	సరూర్‌నగర్	జీహెచ్‌ఎంసీ ట్రాన్స్‌పోర్టు బిల్డింగ్	113.0
	గండిపేట్	మణికొండ	109.5
మేడ్చల్	ఉప్పల్	జీహెచ్‌ఎంసీ జోనల్ ఆఫీస్	104.3
వికారాబాద్	పూడూర్	పెద్దఉమ్మెంతాల్	66.8



పాఠశాలల్లో సకల సదుపాయాలు 7

అదనపు కలెక్టర్ సుధీర్

భూ భారతి అర్జీలను పరిష్కరించాలి 8

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

హస్తంలో అయోమయం!

పట్టించుకోని అధిష్ఠానం

సతమతమవుతున్న కింది స్థాయి నేతలు

ప్రజలకు సమాధానం చెప్పలేని వైనం

పార్టీని వీడేందుకు సిద్ధమంటున్న కార్యకర్తలు

ఘట్‌కేసర్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని పలువురు నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శాసన సభ ఎన్నికల అనంతరం నియోజకవర్గ పెద్దలు పార్టీ గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఎవరికి వారే యమునా తీరుగా మారారని కిందిస్థాయి నాయకులు వాపోతున్నారు. పార్టీ నియోజక వర్గ నేతలు

మిగతా 8వ పేజీలో...



పోచారంలో రహస్య సమావేశం

నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడంతో అధికారులు ఎలాంటి పనులు చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పెద్దలకు చెబితే పెడచెవిన పెడుతున్నారని కిందిస్థాయి నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై పోచారం మున్సిపాలిటీలోని కొందరు ముఖ్యనాయకులు ఇటీవల రహస్య సమావేశం ఏర్పాటు చేసుకొని భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. పరిస్థితి ఇలాగే ఉంటే ప్రయోజనం శూన్యమని కొందరు మండల స్థాయి ముఖ్యనేతలు సమాలోచనలు జరుపుతున్నారు. అవసరమైతే పార్టీకి గుడ్‌బై చెప్పేందుకు సిద్ధం కావాలని పలువురు నాయకులు, కార్యకర్తలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

ప్రమాదాల నివారణకు చర్యలు

» **విద్యుత్ శాఖ ఏడీఈ అశోక్‌రావు**



శామీర్‌పేటలో తనిఖీ చేస్తున్న ఏడీఈ

శామీర్‌పేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ శామీర్‌పేట ఏడీఈ అశోక్‌రావు అన్నారు. గురువారం శామీర్‌పేట పరిధిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణను పరిశీలించారు. పలు ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెరిగిన చెట్లను, పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించారు. విద్యుత్ సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్ ప్రమాదాలపై తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, అసిస్టెంట్ లైన్‌మెన్ వంశీకృష్ణ ఆర్టిషియన్లు నరసింహ, నజీర్‌ఖాన్, అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల్లో భద్రతను మెరుగుపర్చాలి

» **అదనపు కలెక్టర్ రాధికాగుప్తా**

మేడ్చల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లా పరిధిలోని పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, ప్రమాదకర పరిశ్రమల్లో ప్రమాదాలను నివారించడానికి భద్రతా వ్యవస్థలను మెరుగుపర్చాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో హై రిస్క్ కేటగిరీ ఫ్యాక్టరీల స్వీయ ధ్రువీకరణ, జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఫ్యాక్టరీల తనిఖీపై అవగాహన కల్పించారు. రసాయన, ఔషధ పరిశ్రమల్లో భద్రత గురించి చర్చించారు. సిగాచి వంటి ఘటనలు పునరావృతం కాకుండా కార్మిక, కాలుష్య నియంత్రణ బోర్డు, అగ్నిమాపక సేవల విభాగాలతో కూడిన జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పరిశ్రలను



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

తనిఖీ చేయాలని ఆదేశించారు. మొదట రసాయన, ఫార్మా పరిశ్రమలను, తర్వాత మిగిలిన ప్రమాదకర పరిశ్రమలను తనిఖీ చేయాలన్నారు. అన్ని రకాల పరిశ్రమలకు సరిపోయే వివిధ భద్రతా మాడ్యూళ్లను అభివృద్ధి చేయాలన్నారు. ఫ్యాక్టరీల డైరెక్టర్ మోహన్‌బాబు మాట్లాడుతూ తనిఖీల సమయంలో యాజమాన్యాలకు ఎటువంటి వేధింపులు ఉండవన్నారు. ఆస్తి, ప్రాణ నష్టాలను తగ్గించేందుకు భద్రత వ్యవస్థలను అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

» **ఆర్బీఐ స్టేట్ సీజీఎం చిన్మయ్‌కుమార్**



మాట్లాడుతున్న చిన్మయ్‌కుమార్

పరిగి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక అక్షరాస్యత, ఆన్‌లైన్ లావాదేవిలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆర్బీఐ స్టేట్ సీజీఎం చిన్మయ్‌కుమార్ అన్నారు. గురువారం పరిగి మండలం చిట్యాల్ గ్రామంలో జనసురక్ష శిబిరం నిర్వహించారు. పొదుపు బడ్జెట్, ఆర్థిక ప్రణాళిక, బ్యాంకు ఖాతాలు, కేవైసీ అప్‌డేట్, పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై, ఏపీవై, సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్‌లో బెదిరింపులకు భయపడొద్దని సూచించారు. ఖాతాల వివరాలను ఎవరికీ చెప్పొద్దన్నారు. ఏమైనా మోసాలు జరిగితే కస్టమర్ కేర్, లేదా బ్రాంచి అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ జీఎం సతీష్‌కుమార్, డిప్యూటీ జీఎం వినోద్‌కుమార్, ఆర్‌ఎం నితీన్, పరిగి బ్రాంచి మేనేజర్ రోహిణి, ఆర్థిక కౌన్సిలర్లు మల్లేశ్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో రాఖీ సందడి



కడుమూరు ప్రాథమిక పాఠశాలలో రాఖీ కడుతున్న విద్యార్థినులు



బొంరాస్‌పేట: నాగిరెడ్డిపల్లి పాఠశాలలో

రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తుగా రాఖీ వేడుకలు జరుపుకున్నారు. బాలికలు బాలురకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సెలవు ఉండడంతో గురువారం పాఠశాలలో రాఖీ సందడి నెలకొంది. పలు పాఠశాలల్లో విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థినులతో విద్యార్థులకు రాఖీ కట్టించారు. గ్రామాలు, పట్టణాల్లో రాఖీల దుకాణాలు వెలిశాయి.

- పూడూరు/బొంరాస్‌పేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి)

చెత్తకుప్పల్లో కంటి వెలుగు

వికారాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి కొత్తగడి శివారులోని చెత్తకుప్పల్లో కంటి వెలుగు పథకం కింద పంపిణీకి ఉద్దేశించిన వెయ్యికి పైగా అద్దాల సెట్లు కనబడటం కలకలం రేపింది. ఈ అద్దాలపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో ఉండటమే కారణం అని పలువురులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శుభప్రద్‌పటేల్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సురేష్ మాట్లాడారు. కేసీఆర్ ఫొటో ఉంటేనే అద్దాలను చెత్తలో



చెత్తకుప్పలో కంటి వెలుగు అద్దాలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సురేశ్

వేస్తారా? ఇది ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, పేదల కంటి వెలుగును దూరం



చేయడమేనని ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన ఈ అద్దాలు పేదలకు మేలు చేకూర్చాల్సినవే తప్ప చెత్తకుప్పలలో పడేయాల్సినవి కావని పేర్కొన్నారు. వెంటనే ఈ అద్దాలను పునర్వినియోగించి అవసరమున్న పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సంఘటనపై అధికారులను సంప్రదించగా ఎవరూ స్పందించలేదు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘనస్వాగతం


ఘట్‌కేసర్‌లో రాంచందర్‌రావుకు శాలువా కప్పుతున్న నాయకులు

ఘట్‌కేసర్, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): యాదాద్రి, జనగాం జిల్లాల పర్యటనకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకుఘట్‌కేసర్‌లో గురువారం నాయకులు ఘనస్వాగతం పలికారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఘట్‌కేసర్ నుంచి వెళ్తున్న విషయం తెలుసుకున్న నాయకులు బైపాస్ చౌరస్తా వద్ద రాంచందర్‌రావు రాగానే ఆపి శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, హనుమాన్, ప్రవీణ్‌రావు, లక్ష్మారెడ్డి, గొంగల్ల బాలేష్, బాల్‌రాజ్, రవిశంకర్, రమాతీర్థ, రాధిక పాల్గొన్నారు.

ప్రజాసేవకు చిరస్థాయి గుర్తింపు

● స్పీకర్ ప్రసాద్‌కుమార్

వికారాబాద్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి) : మనిషి ఎంతకాలం బతికాడు అన్నది ముఖ్యం కాదని, ఉన్నత కాలం ఎంతమందికి మంచి చేశాడు అనేదే ముఖ్యమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ప్రజాసేవ చేసేవారిని చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని అన్నారు. గురువారం పట్టణంలో సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వికారాబాద్ మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ చీకటిమర్ల విశ్వనాథంగుప్తా ప్రథమవర్ధంతి సంస్మరణ సభకు స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. విశ్వనాథం జీవితంలో రెండు విధాలా విజయవంతమయ్యారని, 103 సంవ్సరాలు పరిపూర్ణంగా జీవించారని, అలాగే వందేళ్లు వికారాబాద్ ప్రజలు గుర్తు చేసుకునే మంచి పనులు చేశారన్నారు. తనను గెలిపించిన వికారాబాద్ ప్రజల రుణాన్ని తీర్చుకోవడమే లక్ష్యమని ప్రసాద్‌కుమార్ అన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథంసత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, కిషన్‌నాయక్, అనంతరెడ్డి, రాంచందర్‌రెడ్డి, రెడ్యానాయక్, సతీష్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.


విశ్వనాథంగుప్తా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రసాద్‌కుమార్


జెండాను ఆవిష్కరిస్తున్న రఘునందన్‌రెడ్డి

ఉపాధ్యాయ పదోన్నతుల ప్రక్రియ

పారదర్శకంగా చేపట్టాలి

● టీయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి

శంకర్‌పల్లి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని టీయూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రఘునందన్‌రెడ్డి కోరారు. శంకర్‌పల్లి ప్రాథమిక పాఠశాల వద్ద టీయూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5,571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి ప్రస్తుత కౌన్సిలింగ్ లోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదోన్నతుల ప్రక్రియ ముగిసేంత వరకూ ఉపాధ్యాయుల సర్దుబాటును తాత్కాలికంగా నిలిపివేయాలని తెలిపారు. ఇతర శాఖల అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారులుగా నియమించడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ ఆరోగ్యకార్డు పథకం ప్రారంభిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్‌పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ, జిల్లా కన్వీనర్ సుదర్శన్, శంకర్‌పల్లి, చేవెళ్ల, షాబాద్, కొందుర్గు మండలాల అధ్యక్ష కార్యదర్శులు అంజయ్య, దయానందం, మొగులయ్య, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శివానందం, రాముశర్మ తదితరులున్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లది కుర్చీల కొట్లాట

బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్


మాట్లాడుతున్న శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులది కుర్చీల కొట్లాట మాత్రమేనని.. అభివృద్ధిపై ధ్యాస లేదని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు టి.యాదీష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గానికి వలస వచ్చిన నాయకులకు కుర్చీల కొట్లాట తప్ప.. ప్రజల సమస్యలు పట్టవని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో విడుదలైన నిధులతో మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల కందుకూరు, మహేశ్వరం మండలాలకు రూ.కోటీ 25లక్షల నిధులు కేటాయించారన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధికి రూ.62 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి అభివృద్ధిపై ధ్యాస లేదు కానీ.. కుర్చీల కొట్లాట మాత్రం ఆగడం లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. నియోజకవర్గంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలు, అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు పాపయ్యగౌడ్, మిద్దె సుదర్శన్‌రెడ్డి, అనంతయ్యగౌడ్, యాదయ్యగౌడ్, పోతర్ల సుదర్శన్‌యాదవ్, శ్రవణ్, పరమేష్, రఘువీర్, చింటూ, సత్యం, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలు ప్రయోజనం చేకూర్చాలి


రమ్య చరితకు పట్టా ప్రదానం చేస్తున్న పురుషోత్తంరెడ్డి

మొయినాబాద్ రూరల్, ఆగస్టు7(ఆంధ్యజ్యోతి): విద్యతో పాటు పరిశోధనలు సమాజానికి ప్రయోజనం చేకూర్చాలని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఛైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధి హిమాయత్ నగర్‌లోని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీకి చెందిన కె.రమ్య చరిత కెమిస్ట్రీ విభాగంలో 'సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యూయేషన్ ఆఫ్ మెటల్ కంప్లెక్సీస్ కంటైనింగ్ మెడిసినాలీ పోటెంట్ హెటిరోసైక్లిక్ ఎన్టిటీస్' అంశంపై డాక్టర్ కవిత పర్యవేక్షణలో పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. అదేవిధంగా రంజిత్ కుమార్ 'ఏ స్టడీ ఆన్ స్ట్రక్చర్డ్ టెక్స్ట్ డేటా అనలిసిస్ యూజింగ్ మెషీన్ లెర్నింగ్ రిథమ్స్' అంశంపై ప్రొఫెసర్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో పరిశోధన చేయగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా రమ్యచరిత, రంజిత్‌కుమార్‌లకు పురుషోత్తంరెడ్డి గురువారం యూనివర్సిటీలో పట్టాలను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు పరిశోధన సమాజానికి ప్రయోజనం చేకూర్చాలని అభిప్రాయపడ్డారు. కెమిస్ట్రీ పరిశోధన యొక్క కీలక పాత్రను ఆయన నొక్కిచెప్పారు. ఇది విద్యాభివృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా సామాజిక శ్రేయస్సును కూడా బాగా మెరుగుపరచాలని సూచించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, వైస్ చాన్స్‌లర్ శంకర్‌లింగం, రిజిస్ట్రార్ రవీందర్, డీన్ ఆచార్య క్రిష్టోఫర్, రాజేందర్‌రెడ్డి, శంకరయ్య, జగదీష్, కుమార స్వామి, డానియేల్, డాక్టర్ సరిత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అండ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు పాల్గొన్నారు.

యోగధ్యాన కేంద్రంలో ఆధ్యాత్మిక వేడుక

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ పట్టణంలోని పతంజలి యోగధ్యాన కేంద్రంలో అర్ధ చాతుర్మాస వ్రత దీక్షా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విష్ణు సహస్రనామ పారాయణం షాద్‌నగర్ అధ్యక్షుడుస్వరాజ్‌బాబు ఆధ్వర్యంలో ప్రతీరోజు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. గురువారం జరిగిన కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు.


హోమం నిర్వహిస్తున్న సభ్యులు




రైతులకు ప్రొసీడింగ్‌లు అందిస్తున్న అధికారి సురేంద్రనాథ్

రైతులకు స్ప్రింక్లర్ల అందజేత

దౌల్తాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో హార్టికల్చర్ అధికారి సురేంద్రనాథ్ గురువారం రైతులకు సబ్సిడీ స్ప్రింక్లర్ల మంజూరు ప్రొసీడింగ్‌లను అందించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు స్ప్రింక్లర్లు, పండ్లు, పూల తోటల పెంపకానికి డ్రిప్, ఉచిత కూరగాయల నారు, పందిళ్ల తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ఆయల్ పామ్ పంట సాగు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, నాయకులు వెంకట్‌రెడ్డి, జంగం వీరన్న, విజయ్‌కుమార్, దస్తప్ప, మాధవ్‌రెడ్డి, కె.రాజు, శ్యామప్ప, ఆయిల్ పామ్ ఫీల్డ్ అధికారి మల్లికార్జున్, మొగులప్ప, జైన్‌కంపెనీ డీలర్ రాజప్ప, పురుషోత్తం, రైతులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



అమృతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

దుద్యాల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డీ జనార్థన్ అన్నారు. గురువారం కుదురుమళ్లకు చెందిన అమృత ఇటీవల బీఎస్ఎఫ్(బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్)కు ఎంపిక కావడంతో పాఠశాలలో ఆమెకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాసూరి నర్సమ్మ-రాములు దంపతులకు ముగ్గురు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నారు. మూడో కూతురు అమృతను దేశ రక్షణ కోసం పంపడం గొప్ప విషయం అన్నారు. హెచ్ఎం సాయప్ప, టీచర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, మంజుల, తిరుపతి, రవికుమార్, శ్రీనివాస్, లత, పాల్గొన్నారు.

పాఠశాలల్లో సకల సదుపాయాలు



తాగునీటి నల్లాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. గురువారం సంగం లక్ష్మీబాయి ఉన్నత పాఠశాలను అసిస్టెంట్ కలెక్టర్ హర్షచౌదరిలతో కలిసి తనిఖీ చేశారు. బోధన ఎలా సాగుతోంది? అని విద్యార్థులను అడిగారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, బియ్యం నాణ్యతను పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. శుభ్రమైన నీటినే తాగాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఇసుక అక్రమ రవాణా అడ్డగింత



వాగు వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

యాలాల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధి విశ్వనాథ్‌పూర్ వాగు నుంచి ఇసుక తరలించొద్దని గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. విశ్వనాథ్‌పూర్ నుంచి కొడంగల్ మండలంలో నిర్మిస్తున్న పోలీసుస్టేషన్లకు తహసీల్దార్ అనుమతులు జారీ చేశారు. తమ వాగు నుంచి ఇసుక తోడితే సమీప బోర్లలో నీటిమట్టం పడిపోతుందని రైతులు ఆందోళన చేశారు. ఇక్కడి వాగు నుంచి ఇసుక తరలింపు అనుమతి రద్దు చేయాలని రెవెన్యూ అధికారులను కోరారు.

రైస్‌మిల్లును తరలించాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

ఆదిభట్ల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండల పరిధి ఉప్పరిగూడ-పోచారం మధ్య గల శ్రీనివాస రైస్‌మిల్లును వేరేచోటుకి తరలించాలని, దుమ్ము, ధూళి, విష వాయువులతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు తెలిపారు. ఈమేరకు గురువారం సాయంత్రం రైస్‌మిల్లు వద్ద రైతులు, ఉప్పరిగూడ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విష వాయువుల కారణంగా పశువులు నేలపై మొలిచే గడ్డిని కూడా మేయలేని పరిస్థితి నెలకొందన్నారు. పశువులు, జీవాలు రోగాలబారిన పడుతున్నాయంటూ వాపోయారు. రైస్‌మిల్లు నుంచి వచ్చే నీటిని పైపుల ద్వారా పొలాల వైపు మళ్లించడంతో పంటలు నష్టపోతున్నామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు సూపర్‌వైజర్ గ్రామస్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు సర్దిచెప్పారు. ఈ విషయమై రెవెన్యూ, పోలీస్ అధికారులతో పాటు కాలుష్య నియంత్రణ మండలి బోర్డుకు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

తెలంగాణ ఏర్పడ్డాక దళితులపై దాడులు

కందుకూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళితుల మీద అనేక దాడులు జరుగుతున్నా పాలకులు మాత్రం పట్టించుకోవడం లేదని కేవీపీఎస్ రంగారెడ్డి కార్యదర్శి ప్రకాశ్ ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం మండల కేంద్రంలో సీఐటీయూ కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేవీపీఎస్ మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం దళితులపై, మైనార్టీ వర్గాలపై దాడులకు తెగబడుతోందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను పట్టించుకోవడం లేదన్నారు. ఈమేరకు దాడులకు నిరసనగా ఈ నెల 13న రంగారెడ్డి జిల్లాలో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని అన్నివర్గాల కార్మికులు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ మహేశ్వరం, తలకొండపల్లి మండలాల కన్వీనర్లు కురుమయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కొందుర్గు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోత్స్న అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్, ఉత్తరాస్‌పల్లి, టేకులపల్లి, భైరంపల్లి, మహదేవ్‌పూర్ గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోత్స్న మాట్లాడుతూ చిన్నారులకు సరైన సమయంలో ఆకుకూరలు అందిస్తే వారి ఎదుగుదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతీరోజు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్లు అనురాధ, శారద, వినోద, భారతి, పార్వతమ్మ గర్భిణీలు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

దుద్యాల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల మహిళలకు కేటాయించే పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాన్ని గురువారం అధికారులు పరిశీలించారు. మండలంలోని హకీంపేట్‌లో స్థలాన్ని గుర్తించేందుకు డీఆర్డీవో పీడీ శ్రీనివాస్, తహసీల్దార్ కిషన్‌నాయక్, డీపీఎం కొమరయ్యల ఆధ్వర్యంలో గ్రామ శివారులోని ప్రధాన రోడ్డు పక్కన 252 సర్వే నంబర్‌లో 20 గుంటల భూమిని గుర్తించారు. స్థలాన్ని ఏపీఎం బందెయ్యకు అప్పగించారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్‌కుమార్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, శ్రీనివాస్, సీసీ సంజీవ్ పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన

(ఐదో పేజీ తరువాయి)

అంతరాయం ఏర్పడింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. కందుకూరు మండల పరిధిలో వాన దంచి కొట్టింది. ఇబ్రహీంపట్నం పరిధిలో ఉరుములు, మెరుపులతో ఓ మోస్తరు వర్షం కురిసింది.

వికారాబాద్ పట్టణంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గొట్టిముక్ల వాగు, ద్యాచారం వాగు, జైదుపల్లి వాగు, గోదాంగూడ వాగులు పొంగిపొర్లాయి. గిర్‌గేట్‌పల్లి రైల్వే గేటు వద్ద వరద ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే మోమిన్‌పేట్ మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది. రోజంతా ఎండ తీవ్రత ఉండి సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం కురిసింది. ధారూరు మండల పరిధిలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వాగులు, వంకలు నిండుగా ప్రవహించాయి. హరిదాసుపల్లి-చింతకుంట గ్రామాల మధ్య వాగు రోడ్డుపై పొంగి పొర్లింది. దీంతో ధారూరు నుంచి చింతకుంట వైపు రాకపోకలు నిలిచిపోయాయి.



మోమిన్‌పేట్‌లో కురుస్తున్న వర్షం



రహదారులు జలమయం

పరిగి నియోజకవర్గంలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఇళ్లలోకి, పంట పొలాల్లోకి వరద నీరు చేరింది. పరిగి, దోమ, పూడూరు మండలాల్లో కురిసిన భారీ వర్షానికి ప్రజలు, రైతులు ఇబ్బందులు పడ్డారు. పరిగి మునిసిపల్ పరిధిలోని బీసీ కాలనీ, పాత పరిగిలోని కాలనీలు జలమయమయ్యాయి. రోడ్లన్నీ జలమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. వాగులు వంకలు పారాయి. పరిగి మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాల్లో నీరు చేరింది. మొక్కజొన్న, జొన్న పొలాల్లో నీరు చేరడంతో రైతులు ఇబ్బంది పడ్డారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వర్షపాతం ఇలా..

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలో అత్యధికంగా 126.5 మిల్లీమీటర్లు నమోదైంది. అలాగే సరూర్‌నగర్ మండలం జీహెచ్‌ఎంసీ ట్రాన్స్‌పోర్టు బిల్డింగ్ వద్ద 113.0 మిల్లీమీటర్లు, గండిపేట్ మణికొండలో 109.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మహేశ్వరం మండలం అమీర్‌పేట్‌లో 98.0మిల్లీమీటర్లు, సరూర్‌నగర్ మండలం ఎల్బీనగర్(జీహెచ్‌ఎంసీ) వద్ద 97.8 మిల్లీమీటర్లు, కందుకూరు మండలం రాచులూరులో 95.5మిల్లీమీటర్లు, సరూర్‌నగర్ మండలం రాక్‌టౌన్ కాలనీలో 91.5 మిల్లీమీటర్లు, అలకపూరి కమ్యూనిటీ హాల్ వద్ద 90.0 మిల్లీమీటర్లు, ఫరూక్‌నగర్ మండలం షాద్‌నగర్‌లో 82.5 మిల్లీమీటర్లు, లింగోజిగూడ వద్ద 82.0 మిల్లీమీటర్లు, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తాటివనంలో 75.8 మిల్లీమీటర్లు, శేరిలింగంపల్లి మండలం కాకతీయ హిల్స్, మాదాపూర్ వద్ద 74.3 మిల్లీమీటర్లు, జేపీఎన్ నగర్ కమ్యూనిటీహాల్, మియాపూర్ వద్ద 74.0 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం జీహెచ్‌ఎంసీ జోనల్ ఆఫీస్ వద్ద అత్యధికంగా 104.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. న్యూ నాగోల్ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద 93.5 మిల్లీమీటర్లు, మూర్తినగర్, మహిళ సభ సెంటర్ వద్ద 87.8 మిల్లీమీటర్లు, బాలానగర్ కమ్యూనిటీహాల్ వద్ద 79.0 మిల్లీమీటర్లు, రామంతాపూర్‌లో వార్డు ఆఫీస్ వద్ద 77.5 మిల్లీమీటర్లు, ముసారమ్‌బాగ్ వార్డు ఆఫీస్ వద్ద 76.0 మిల్లీమీటర్లు, కూకట్‌పల్లి ఈఎస్ఎస్‌హెచ్‌ఎంటీ హిల్స్, హైదర్‌నగర్ వద్ద 75.3 మిల్లీమీటర్లు, కూకట్‌పల్లి మండలం శంషీగూడ వద్ద 70.8 మిల్లీమీటర్లు, సీబీసీఐడీ కాలనీ, కేపీహెచ్‌పీలో 70.5 మిల్లీమీటర్లు, పీహెచ్‌సీ సెంటర్ పీర్జాగూడ వద్ద 65.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం పెద్దఉమ్మెంతాల్‌లో 66.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. బషీరాబాద్‌లో 66.5 మిల్లీమీటర్లు, ధారూరులో 48.0 మిల్లీమీటర్లు నమోదైంది.



సమావేశంలో మాట్లాడుతున్న కేఎస్ రత్నం

అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్

● మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్ల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల్లో అభివృద్ధిని గాలికొదిలేసి ప్రతిపక్ష పార్టీలపై విమర్శించడమే పనిగా పెట్టుకుందని బీజేపీ సీనియర్‌నాయకుడు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆరోపించారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. రత్నం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కనపెట్టి మాయమాటలతో కాలయాపన చేస్తుందని, గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా బాగుచేయడం లేదన్నారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు బీజేపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుంచి పెద్దమొత్తంలో నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని, నియోజకవర్గంలో రూ.కోటి 50లక్షలతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో రూ.3కోట్ల 70లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని చెప్పారు. రోడ్ల నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వలేని స్థితిలో ఉందని విమర్శించారు.

విస్మరించిన నాయకులు

పూటకో పార్టీ మారిన నాయకులు అభివృద్ధిని విస్మరించి స్వార్థరాజకీయాల కోసం పని చేస్తున్నారని రత్నం ధ్వజమెత్తారు. పార్టీలు మారిన ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యలు సొంత నియోజకవర్గమైన చేవెళ్ల అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాలు, పైరవీలు, కుటుంబ పాలన సాగిస్తున్నారే తప్ప అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, చేవెళ్ల అభివృద్ధిపై చర్చికు రావాలని సవాల్ విసిరారు. సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, మండలాధ్యక్షుడు శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, శంకర్‌గౌడ్, అశోక్, సత్యనారాయణ, జయసింహారెడ్డి, తదితరులు ఉన్నారు.



సినిమా యూనిట్ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

చేవెళ్లలో కలివి వనం సినిమా సాంగ్ రిలీజ్

చేవెళ్ల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో గురువారం సాయంత్రం కలివి వనం సినిమాసాంగ్ రిలీజ్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా యూనిట్ సభ్యులు సందడి చేశారు. కార్యక్రమంలో సినిమా డైరెక్టర్ రాజ్ నరేంద్ర, బిత్తిరి సత్తి అలియాస్ పామెన రవి, నటి నాగదుర్గ, సీనియర్ నటుడు గాంధీ, నిర్మాతలు మల్లికార్జున్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, నాయకులు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు మెమోలు

» ఫేక్ అటెండెన్స్‌తో ఆరుగురికి జారీ

కులకచర్ల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో ఫేక్ అటెండెన్స్‌కు పాల్పడిన ఆరుగురు పంచాయతీ కార్యదర్శులకు అధికారులు మెమోలు జారీ చేశారు. ఇటీవల ఫేక్ అటెండెన్స్‌పై పంచాయతీరాజ్ కమిషనర్ ఆరా తీయగా కులకచర్ల మండలంలో గోరిగడ్డ తండా జీపీ కార్యదర్శి కామెరిద్దీన్, చాపలగూడెం కార్యదర్శి శ్రీనివాస్, చౌడాపూర్ మండలం మందిపాల్ కార్యదర్శి స్వరూప, మల్కాపూర్ కార్యదర్శి రేణుక, కొత్తపల్లి తండా కార్యదర్శి ఫిరోజ్‌ఖాన్, కల్మన్ కాల్వ కార్యదర్శి బాల్‌రాజ్‌ను గుర్తించారు. దీంతో సదరు కార్యదర్శులకు డీపీవో జయసుధ మెమోలు జారీ చేశారు. మీపై ఎందుకు చర్యలు తీసుకోవద్దో సంజాయిషి ఇవ్వాలని సూచించారు.

సిబ్బంది వచ్చాకే..కొత్త రూట్లకు బస్సులు

» షాద్‌నగర్ డీఎం ఉష

షాద్‌నగర్ అర్బన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ డిపోలో సిబ్బంది కొరత ఉందని, ఆ సమస్య పరిష్కారమయ్యాక కొత్త రూట్లకు బస్సులను నడిపిస్తామని డిపో మేనేజర్ ఉష తెలిపారు. గురువారం డిపో పరిధిలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. షాద్‌నగర్ డిపో పరిధిలోని కొత్త రూట్లకు బస్సులను నడపాలని, నైట్ ఆల్ట్ బస్సులను వేయాలని, ట్రిప్పులను పెంచాలని ప్రయాణికులు కోరడంతో ఆమె ఈ విధంగా స్పందించారు. షాద్‌నగర్ డిపోలో అద్దె వాటితో కలిపి 89 బస్సులు ఉన్నాయని, కేవలం 104 మంది డ్రైవర్లు, 150 మంది కండక్టర్లు మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 40 రూట్లలో బస్సులను నడిపిస్తున్నామని, సరిపడా సిబ్బంది లేకపోవడంతో కొత్తరూట్లలో బస్సులను పంపలేకపోతున్నామని తెలిపారు. షాద్‌నగర్ నుంచి అరంఘర్‌కు నడిపిస్తున్న బస్సులు శంషాబాద్ బస్టాండ్‌కు వెళ్లి వచ్చేలా చర్యలు తీసుకుంటామని డీఎం తెలిపారు.

బీసీ రిజర్వేషన్లు సాధించే వరకూ పోరాటం

● రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్



మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్



ఢిల్లీలో మంత్రులు శ్రీహరి, ప్రభాకర్‌లతో లాల్‌కృష్ణ, తదితరులు

దుద్యాల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి):తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం ఆగదని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ రెండు రోజుల ధర్నా సందర్భంగా గురువారం ఆయన పాల్గొన్నారు. శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల పదవుల్లో 42శాతం రిజర్వేషన్, చట్ట సభల్లోనూ రిజర్వేషన్ కల్పించాలన్నారు. బిల్లును పార్లమెంట్ తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం కొడంగల్ తాలూకా అధ్యక్షుడు బస్వరాజ్‌యాదవ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, నాయకులు యాదగిరిపటేల్, సత్యపాల్, కృష్ణ, మన్సూర్, రాజు, కాశీయాదవ్, గోపాల్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ ధర్నాలో పరిగి నాయకులు

పరిగి: బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల కోసం ఢిల్లీలో గురువారం నిర్వహించిన ధర్నాలో పరిగి నాయకులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎం.లాల్‌కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఢిల్లీకి తరలివెళ్లారు. మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు.. లాల్‌కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు.



నీలకంఠస్వామిని శావపై ఊరేగిస్తున్న భక్తులు

ముగిసిన నీలకంఠ స్వామి మహోత్సవాలు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): కొర్రెములలోని మహాంకాళి సమేత భ్రమసూత్ర నీలకంఠస్వామి ఆలయ వార్షిక మహోత్సవాలు గురువారం ముగిశాయి. స్వామివారికి ప్రత్యేకపూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి స్వామివారి ఏశావను ఊరేగించారు. భక్తులు భజనలతో ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓరుగంటి కవిత, వెంకటేశ్‌గౌడ్, రాజు, నాగార్జున, బొడ్డు వినోద, ఆంజనేయులు, రవికుమార్, దుర్గరాజు గౌడ్ పాల్గొన్నారు.

ఎస్టీ యువకుడిని బీసీ అని చెబుతూ..

» కుల ధ్రువీకరణ పత్రంలో పొరపాటు

» మీ-సేవలో ప్రింట్ తీసి చూసుకొని కంగుతిన్న యువకుడు.. సాంకేతిక సమస్యవల్లే

కేశంపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆ యువకుడు ఎనిమిదేళ్ల క్రితం తనకు జారీ చేసిన కులధ్రువీకరణ పత్రాన్ని తాజాగా మీ సేవ కేంద్రంలో ప్రింట్ తీసి చూసుకొని కంగుతిన్నాడు! తాను ఎస్టీ అయితే ఆ సర్టిఫికెట్‌లో బీసీగా ఉండటం చూసి ఆందోళనకు గురయ్యాడు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన జర్పుల శ్రీహరికి ఎదురైన సమస్య ఇది. ఇంజనీరింగ్‌లో చేరేందుకు శ్రీహరి 2017 ఆగస్టు 18న కేశంపేట తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎస్టీ ధ్రువీకరణ పత్రాన్ని పొందాడు. ఉన్నత చదువుల కోసం కుల ధ్రువీకరణ పత్రం కాపీ అవసరపడటంతో బుధవారం శ్రీహరి తండ్రి దాసునాయక్ కేశంపేటలోని ఓ మీ సేవ కేంద్రంలో కుమారుడి ఆధార్ నంబరు ఆధారంగా ప్రింట్ తీసుకున్నాడు. అయితే ఆ పత్రంలో శ్రీహరి బీసీ అని వచ్చింది. అయితే ఆ పత్రం మధ్య భాగంలో ఎస్టీగా వివరాలున్నాయి. సర్టిఫికెట్‌లో ఇలా రెండు కులాల వివరాలు ఉండటాన్ని చూసి ఆందోళనకు గురైన దాసునాయక్ గురువారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సరి చేయాలని కోరాడు. సర్వర్, పోర్టల్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా కుల ధ్రువీకరణ పత్రం జారీలో పొరపాటు జరిగి ఉండొచ్చునని, సరిచేసి ఇస్తామని తహసీల్దార్ ఆజం అలీ చెప్పారు.



2017లో జారీ చేసిన ఎస్టీ కులం సర్టిఫికెట్



2025 ఆగస్టు 6న తీసుకున్న ప్రింట్‌లో ఎస్టీ కులం సర్టిఫికెట్‌లో బీసీగా నమోదు

షీ టీం సేవలపై అవగాహన



యాలాల కేజీబీవీ విద్యార్థినులతో డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, ఎస్ఐ విఠల్, ప్రిన్సిపాల్

యాలాల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): యాలాల కేజీబీవీలో షీ టీంపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ బాలకృష్ణారెడ్డి మాట్లాడారు. బాలికలు, మహిళలు ఎవరైనా ఆపద సమయంలో షీ టీం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డయల్ 100 నంబర్‌కు ఫోన్‌చేయాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమ ంలో ఎస్ఐ విఠల్, ప్రిన్సిపాల్ మంగమ్మ పాల్గొన్నారు.

కార్యాలయాన్ని సందర్శించిన ఏడీవో



తహసీల్దార్ కార్యాలయంలో ఏడీవో

పూడూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఏడీవో పరిశీలించారు. తహసీల్దార్ భరత్‌కుమార్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వస్తున్న ఫిర్యాదులు, ప్రజల సమస్యలపై తహసీల్దార్‌ను ఆరా తీశారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

దుద్యాల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని దుద్యాల ఎస్సై యాదగిరి అన్నారు. మండలంలోని ఆలేడ్‌కు చెందిన ఊటుపల్లి యాదగిరి గ్రామంలో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో అతడిని ఎస్సై అభినందించారు. ప్రతీ గ్రామంలో ఇలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణ సాధ్యం అన్నారు.

మీ సేవ సెంటర్లపై ఫిర్యాదు

ధారూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ధారూరులోని వివిధ మీ సేవ సెంటర్ల నిర్వాహకులపై దోర్నాల్‌కు చెందిన మహిపాల్ తహసీల్దార్ సాజిదా బేగంకు గురువారం ఫిర్యాదు చేశారు. మీ సేవ కేంద్రాల్లో ప్రజల నుంచి నిర్దేశిత మొత్తం కంటే అధిక రుసుం తీసుకుంటున్నారని తెలిపాడు. తాను రేషన్ కార్డు కోసం మీ సేవలో దరఖాస్తు చేయగా ప్రభుత్వం సూచించి రూ.45కు రశీదిచ్చి రూ.60 తీసుకున్నాడని తెలిపాడు. ఇదేమని అడిగితే ఏం చేసుకుంటారో, ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని బెదిరించాడని వాపోయాడు. మండలంలో మీ సేవ కేంద్రాల నిర్వాహకుల దోపిడీని అరికట్టాలని ఆయన కోరారు.

భూ భారతి అర్జీలను పరిష్కరించాలి



మండలాధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ధారూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 14లోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం భూ భారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. సదస్సుల్లో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వాటిని తక్షణమే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. విరాసత్, పెండింగ్ మ్యుటేషన్, పీవోపీ, డీఎస్ పెండింగ్ లాంటి అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల తిరస్కరణకు స్పష్టమైన కారణాలతో రికార్డు చేయాలని ఆయన సూచించారు. కాగా అంతకు ముందు ఆయన రెవెన్యూ సదస్సుల్లో ఆయా మాడ్యూల్స్‌లో ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా ఎంత మందికి నోటీసులిచ్చారు? అని అధికారులను ప్రశ్నించారు. క్షేత్రస్థాయి పరిశీలనలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమీక్షలో తహసీల్దార్ సాజిదా బేగం, డీటీ విజయేందర్, ఆర్ఐలు దేవేందర్‌రెడ్డి, స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



పూడూరు: తోటి విద్యార్థులకు రాఖీకట్టి హారతిస్తున్న విద్యార్థినులు



కొడంగల్: మొక్కలకు రాఖీలు కడుతున్న విద్యార్థులు



ధారూరు: గురుదోట్ల పాఠశాలలో రక్షాబంధన్

కొడంగల్/కొడంగల్ రూరల్/బొంరాస్‌పేట్/ధారూరు/పూడూరు/చౌడాపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లోని ఇండస్ వ్యాలీ పాఠశాలలో విద్యార్థులు గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలోని మొక్కలకు రాఖీలు కట్టిన అనంతరం రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి, ఏబీవీపీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో కొడంగల్‌లోని శ్రీబాలాజీ కేజీ ఉన్నత, విశ్వ భారతి, గాయత్రి పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఏబీవీపీ నాయకులు నిఖిల్‌కుమార్, ఆదిత్య, నరేశ్, రవి, బహదూర్, వెంకటేశ్, నరేశ్ పా ల్గొన్నారు. బొంరాస్‌పేట్ జెడ్పీ, ఏర్పుమళ్ల యూపీఎస్, నాగిరెడ్డిపల్లి పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. 'నేను నీకు రక్ష- నువ్వు నాకు రక్ష-మనిద్దరం దేశానికి రక్ష అనే నినాదంతో విద్యార్థులు రాఖీలు కట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, టీచర్లు పాల్గొన్నారు. ధారూరు మండలం గురుదోట్ల స్కూల్లో రాఖీ పండుగను నిర్వహించారు. విద్యార్థినులు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హెచ్ఎం ఎల్లప్ప, టీచర్లు రాజేందర్, బాల్‌రాజ్, అశ్విని, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. పూడూరు మండలం కడుమూరు పాఠశాల హెచ్ఎం మధు ఆధ్వర్యంలో రాఖీ పండుగను జరుపుకున్నారు. బాలికలు బాలురకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో టీచర్లు అనూష, హరీష్‌బాబు, తల్లిదండ్రులు అంజలి, పల్లవి, కృష్ణవేణి, నసీం, అంజయ్య, నర్సింహులు, చెన్నయ్య, లింగం, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు. చౌ డాపూర్ మండలం వీరాపూర్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమి వైశిష్ట్యంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకాంత్, టీచర్లు గ్రామస్తులు మధుసూదన్, జనార్దన్, నర్సిములు, వెంకటేశ్, నర్సిములు, హనుమంతు, లింగం తదితరులు పాల్గొన్నారు.



చౌడాపూర్: వీరాపూర్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకల్లో విద్యార్థులు



కొడంగల్: శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు

క్రైం కార్నర్

వ్యక్తిపై దాడి కేసు విచారణ ముమ్మరం

బషీరాబాద్, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి):యువకుడిపై దుండగులు కత్తులతో దాడిచేసిన కేసును విచారణను పోలీసులు ముమ్మరం చేశారు. తాండూరు డీఎస్పీ బాలక్రిష్ణారెడ్డి నేతృత్వంలో రూరల్ సీఐ నగేశ్ ఆధ్వర్యంలో బషీరాబాద్ ఎస్ఐ నుమాన్‌అలీ, సిబ్బంది, బాధితుడు సయ్యద్ ఫజల్ ఇచ్చిన సమాచారంతో విచారణకు చేస్తున్నారు. ఈ కేసులో నలుగురిపై పోలీసులకు ఫజల్ మూగసైగతో వివరించాడు. దీంతో వారికి పోలీసులు ఫోన్ చేయగా తాము వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నట్లు చెప్పారని తెలిసింది. బాధిత యువకుడిని మెరుగైన చికిత్స కోసం కుటుంబీకులు హైదరాబాద్‌కు తరలించారు. ఈ కేసు విషయమై ఎస్ఐని స్పందన కోరగా.. విచారణ కొనసాగుతోందని, చికిత్స అనంతరం బాధితుడొచ్చాక మరిన్ని వివరాలు సేకరించి పూర్తిస్థాయిలో విచారణ చేపడుతామని ఆయన వివరించారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



పరిగి,ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందింది. బసిరెడ్డిపల్లి రైతు రోషన్‌కు చెందిన ఎద్దు పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్ కొట్టి మృతి చెందింది. ఎద్దు విలువ రూ.80వేలు ఉంటుందని రైతు వాపో యాడు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచేలేని కారణంగా షాక్ తగిలి ఎద్దు మృతి చెందిందని తెలిపాడు. ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరుతున్నాడు.

గంజాయి నిందితుడికి రిమాండ్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): బస్సులో గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ స్పెషల్ టీం పోలీసులు అరెస్టు చేసి ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బస్సులో గంజాయి తరలిస్తున్నారని సమాచారం మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు. బస్సులో తనిఖీ చేయగా ప్రభురాజ్(30) బ్యాగ్‌లో కిలో గంజాయి పట్టుబడింది. నిందితుడిని అదుపులోకి తీసుకొని సెల్‌ఫోన్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం ప్రభురాజ్‌ను రిమాండ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): ఇంటికి తాళం వేసి ఊరెళ్లి తిరిగొచ్చేసరికి చోరీ జరిగిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ పరిధి ఈడబ్ల్యూఎస్ కాలనీ ప్రైమ్‌ల్యాండ్ వెంచర్‌లో ఉంటున్న నాగవల్లి చంద్రమౌళి(75) గత 29న ఇంటికి తాళం వేసి వరంగల్ వెళ్లాడు. బుధవారం వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి చోరీ చేసినట్టు గుర్తించాడు. పూజ గదిలోని 25తులాల పూజసామగ్రి, కొంత నగదు ఎత్తుకపోయారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్

దుద్యాల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై యాదగిరి తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పోలెపల్లి నుంచి దుద్యాలకు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం అర్ధరాత్రి దుద్యాల శివారులో పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సిలిండర్ పేలుడు ఘటనలో మృతుడి గుర్తింపు



కె.మురళి(ఫైల్)

మేడ్చల్ టౌన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మార్కెట్‌లో సిలిండర్ పేలిన ఘటనలో మృతి చెందిన యువకుడిని పోలీసులు గుర్తించారు. మృతుడు మెదక్ జిల్లా మక్త భూపతిపూర్ గ్రామానికి చెందిన కె.మురళి అని సీఐ సత్యనారాయణ గురువారం తెలిపాడు. మురళి మేడ్చల్ సమీపంలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తూ పట్టణంలో ఉంటున్నాడని తెలిపారు. మృతుడి ఆచూకీ కోసం ప్రచారం చేయగా వివరాలు తెలిశాయని తెలిపారు.

మందులతో క్షయను నివారించొచ్చు



బండవెల్కిచర్లలో వ్యాధిగ్రస్తులతో వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్

కులకచర్ల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మందులతో క్షయవ్యాధిని తగ్గించొచ్చని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం బండవెల్కిచర్లలో టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. బండవెల్కిచర్ల, రాంనగర్, బొంరెడ్డిపల్లి, చెల్లాపూర్ గ్రామాలకు చెందిన 100 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు. క్షయవ్యాధి, రక్తపోటు,ధూమపానం, హెచ్ఐవీ తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. టీబీ రోగులకు ఆహారం నిమిత్తం వారి ఖాతాల్లో రూ.1,000 జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్, గోపాల్, టీబీ హెల్త్ విజిటర్ రాజు, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



ఫ్రెషర్స్ డేలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

కొడంగల్ రూరల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని కొడంగల్ ఎంజేపీటీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉడిమేశ్వరం సమీపంలో గల కొడంగల్ ఎంజేపీటీ కాలేజీ, దౌల్తాబాద్ పాఠశాలలో నిర్వహించిన కొత్త విద్యార్థుల స్వాగత కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయ సాధకు పాటుపడాలన్నారు. గత సంవత్సరం ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయా కాలేజీ, పాఠశాలల ప్రిన్సిపాళ్లు నగేశ్, రేఖ్యానాయక్, కాశప్ప, ఉపాధ్యాయులు అనంతరాములు, విజయ్, నరేశ్, అశ్విని, కిషన్, మానెప్ప, రాధ పాల్గొన్నారు.

'డిక్లరేషన్‌తో బీసీలకు కాంగ్రెస్ మోసం'

నవాబుపేట, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌తో బీసీలను మోసం చేసిందని బీజేపీ జిల్లా కార్యదర్శి సార జగన్ గురువారం పేర్కొన్నారు. కుల గణన సర్వే బోగస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు బీసీ ముఖ్యమంత్రిని చేయలేదని ఆరోపించారు. ప్రజలు ఆ పార్టీని నమ్మడంలేదని తెలిపారు.

10న పుష్ప బిల్వార్చన

వికారాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 10న అనంతగిరిపల్లిలోని బుగ్గ రామలింగేశ్వర ఆలయంలో వికారాబాద్ వీరశైవ సమాజం ఆధ్వర్యంలో పుష్ప బిల్వార్చన నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

గురుకులంలో అధ్యాపకులను నియమించాలి



పరిగిలోని ఎస్టీ బాలికల గురుకులం గేటు వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

సపరిగి,ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పరిగిలోని గురుకుల విద్యాలయంలో అధ్యాకులను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్టీ బాలికల గురుకులం విద్యాలయం గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను ఇప్పటికీ భర్తీ చేయకపోవడం సరికాదన్నారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. వసతులు, ఆహారం సరిగ్గా అందివ్వడం లేదన్నారు. వసతుల కల్పన, ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సచిన్, నితిన్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్

కులకచర్ల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కిరణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గురువారం ఆసుపత్రిలో మండల అధికారులు, పాఠశాలల హెచ్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 11న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. ఆ రోజు లేని వారికి ఆగస్టు 18న వేయాలన్నారు. కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతం అయ్యేలా చొరవ చూపాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈవో హబీబ్ అహ్మద్, ఐసీడీఎస్ సూపర్వైజర్ యాదమ్మ, అంజమ్మ, హెచ్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరుతున్న నర్సింహారెడ్డి

పూడూరు/పరిగి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి):పూడూరు సొసైటీ మాజీ చైర్మన్ పి.నర్సింహారెడ్డి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ తాజుద్దీన్‌లు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మరికొందరు వారి అనుచరులు సైతం పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు రామ్‌రెడ్డి, అజారుద్దీన్, రాజేందర్‌రెడ్డి, వెంకటయ్య, సత్యనారాయణ, సతీష్, హరీశ్వర్‌రెడ్డి, నజీర్, రామచంద్రయ్య, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పి.సబితారెడ్డిల సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పరిగి మండలం బసిరెడ్డిపల్లి మాజీ సర్పంచి సూరప్ప, అతడి అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. మాదారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.



మాజీ సర్పంచ్ సూరప్పకు కండువా కప్పుతున్న కేటీఆర్

పారిశుధ్య చర్యలు తీసుకోవాలి



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న డీపీవో జయసుధ

దోమ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై చర్యలు తీసుకోవాలని డీపీవో జయసుధ అన్నారు. గురువారం దోమ మండల పరిషత్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామానాయక్ పాల్గొన్నారు.

హస్తంలో అయోమయం!

(ఐదో పేజీ తరువాయి)

తమ పనులగురించి తప్ప కార్యకర్తల గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలొస్తున్నాయి. పార్టీ పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో తమ భవిష్యత్తు ఏమిటనే ఆలోచలో పడ్డారు.

నేతలకు అధికారుల ఇబ్బందులు!

శాసన సభ ఎన్నికలు ముగిసి 18నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పార్టీ సమావేశం నిర్వహించి గెలుపోటములపై సమీక్ష నిర్వహించకపోవడంలో అంతర్యమేమిటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడానికి ఇబ్బందులు పడుతున్నామని కార్యకర్తలు వాపోతున్నారు. మొదట్లో గ్రామానికి 20మందికి చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని నాయకులు చెప్పినా నలుగురైదుగురికి మించి రాలేదని అంటున్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ కమిషనర్ల వద్దకు వెళ్లి వివరాలు అడిగితే ఓ కమిషనర్ స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. కిందిస్థాయిలో ప్రజలు, కార్యకర్తలు ఇళ్లు నిర్మించుకుంటే అధికారులు వివిధ కారణాలు చూపి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తమ గోడు వినిపించుకునే వారే కరువయ్యారని వాపోతున్నారు.

పాఠశాలకు కుర్చీల బహూకరణ



పాఠశాలకు కుర్చీలు అందిస్తున్న ఉద్యమకారుడు శేఖర్

నవాబుపేట, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని మీనపల్లి కలాన్ జిల్లా పరిషత్ పాఠశాలకు తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ వార్డు సభ్యుడు శేఖర్ సొంతంగా కుర్చీలు అందజేశారు. తాను చదువుకున్న పాఠశాలకు తన వంత సాయంగా కుర్చీలు బహూకరించానని ఆయన తెలిపారు.

కాలేజీలో సదుపాయాల కల్పనకు కృషి



కళాశాలలో కేఫ్టేరియాను ప్రారంభిస్తున్న చైర్మన్ కె.ప్రతాప్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని కేపీఆర్ఐటీ కళాశాల చైర్మన్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఘనాపూర్‌లోని కేపీఆర్ఐటీ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కోసం నిర్మించిన కేఫ్టేరియాను గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం కళాశాలలో సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దని, కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో కేపీఆర్ఐటీ కళాశాల వైస్‌చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, కార్యదర్శి రాకేశ్‌రెడ్డి, డైరెక్టర్ సుధీర్ ప్రేమ్‌కుమార్, జీవీకే రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిశువులకు తల్లి పాలు శ్రేష్ఠమైనవి

బొంరాస్‌పేట్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తల్లిపాలు పుట్టిన బిడ్డకు శ్రేష్ఠమైనవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణిమాల అన్నారు. బొంరాస్‌పేట్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పింఆరు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహనుండాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

కులకచర్ల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి):బ్యాంకు లావాదేవీలపై ఎస్బీఐ ఆధ్వర్యంలో గురువారం ఇప్పాయిపల్లిలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ బీమాలపై వివరించారు. ఆర్‌బీఐ హైదరాబాద్ రీజనల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్, జనరల్ మేనేజర్ సతీశ్‌కుమార్, డీజీఎం వినోద్‌కుమార్, కస్తూరి, ఎస్బీఐ ఆర్ఎం ఎం.నితన్‌కుమార్, కులకచర్ల బీఎం గోపాల్‌సింగ్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.